

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

09 జులై 2025 పేజీలు : 08

## సంస్కార రహిత ప్రసన్నను ప్రజా జీవితం నుంచి బహిష్కరించండి

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

రాజకీయంగా ఎదుర్కోలేక మాజీ ఎమ్మెల్యే ప్రసన్న తనను అసభ్య పదజాలంతో దూషించారని, ఇలాంటి సంస్కార రహిత ప్రసన్నను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. తనపై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నపై జిల్లా అడిషనల్ ఎస్‌పిసికి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తాను ప్రసన్న హయాంలో జరిగిన గ్రావెల్ దోపిడి, అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా సభ్య సమాజం తలదించుకునేలా నోరు పారేసుకున్న ప్రసన్నను మహిళా సమాజం క్షమించదన్నారు. నీ అవినీతి అక్రమాలు ఇక చెల్లవంటూ కోవూరు ప్రజానీకం ఛీకొట్టి శాశ్వతంగా ప్రజా జీవితం నుంచి వెలివేశారన్నారు. సంస్కార రహితంగా మాట్లాడే ప్రసన్నపై చట్టపరంగా ఎదుర్కుంటానన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో

-మిగతా 2లో




# ప్రసన్నపై ఆగ్రహించిన మహిళా జనం

## అరెస్ట్ చేయాలంటూ కోవూరు దిగ్బంధనం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రసన్న డౌన్ డౌన్ అనే నినాదాలతో కోవూరు ప్రతిధ్వనించింది. సభ్య సమాజం తలదించుకునేలా ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై ప్రసన్న చేసిన అనుచిత వాఖ్యలకు నిరసిస్తూ వందలాదిగా మహిళలు ప్ల కార్డులు చేతపట్టుకొని రోడెక్కారు. ఆగ్రహించిన మహిళా జనం ప్రసన్నను వెంటనే అరెస్టు చేయాలన్న డిమాండ్ చేశారు. మహిళలను కించపరిచే ప్రసన్న దుష్ట చేష్టలను నిరసిద్దాం.. స్త్రీలను కించపరిచే నీచ సంస్కృతకి సమాధి చేద్దామంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ప్రసన్నా.. నీకు అక్క చెల్లెళ్ళు లేరా, మహిళలను కించపరిచే నీ శిఖండి చేష్టల మానవా.. అనే నినాదాలతో శాపనార్థాలు పెట్టారు. మహిళలను కించపరిచే దిగజారుడు రాజకీయాలు చేసే క్యారెక్టర్‌లెస్ ప్రసన్నను రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరించాలంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కోవూరు జనం ఛీ కొట్టినా.. నిన్ను చిత్తూ చిత్తుగా ఓడించినా.. నీకు బుద్ధి రాలేదా ! ప్రశాంతమ్మ జోలికొస్తే సమాధి కడతాం.. అంటూ ప్రసన్నను హెచ్చరించారు.

## జోహార్.. వైఎస్సార్

**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలోనూ, నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాకాణి పూజితమ్మ, వైసీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జెంకె వెంకటరెడ్డితో కలిసి వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి

-మిగతా 2లో

## ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న నీచమైన వ్యాఖ్యలు చేశారు

**మంత్రి నారాయణ**



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను మంత్రి నారాయణ తీవ్రంగా ఖండించారు. మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడడం దారుణమన్నారు. మహిళలపై నోరు పారేసుకోవడం వైసిపి నేతలకు కొత్తేమి కాదని, గతంలో ఆ పార్టీ అధి నేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా మంత్రి నారాయణ గుర్తు చేశారు. పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలి సేందుకు వెళ్లారని షర్మిలపై అసభ్యంగా మాట్లాడి న వైసిపి నేతలకు సభ్యతా సంస్కారాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాట లోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారు. మహి ళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో మరోసారి బయటపడిందన్నారు. మహిళ ల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## రొట్టెల పండుగకు భారీగా తరలివచ్చిన భక్తులు

- మూడో రోజు రొట్టెల పండగకు భక్తజన కోలాహలం
- ఎండ తీవ్రతలోనూ తగ్గని భక్తుల రద్దీ
- మంగళవారం ఒక్కరోజు 4 లక్షల మందికి పైగా వచ్చిన భక్తులు
- ఉద్యోగం, వివాహం, సంతానం రొట్టెలకు డిమాండ్
- పటిష్ట ఏర్పాట్లతో భక్తుల సంతృప్తి



వివరాలు 3లో



బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు భక్తులు పోటేత్తారు. మంగళవారం నాలుగులక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

- ప్రసన్న వ్యాఖ్యలను సమాజం క్షమించదు..
- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

# సంస్కారహీనుడు ప్రసన్న




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి పట్ల అనుచితంగా మాట్లాడిన నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సంస్కారహీనుడని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. పొదలకూరు ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రసన్న వ్యాఖ్యలను సభ్య సమాజం క్షమించదన్నారు. 1996లో పార్ల మెంటు ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడి చొక్కా పట్టుకుంటానని, ఎన్నికల్లో ఓడిపోగానే కాళ్లు పట్టుకున్నాడని తెలిపారు. తిట్టడం ఆ తర్వాత కాళ్లు పట్టుకోవడం ప్రసన్నకు మొదటి నుంచి అలవాటేనన్నారు. నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కొడుకుగా ఆ కుటుంబం పేరును భ్రష్టు పట్టిస్తున్నాడని అవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ప్రసన్న లాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదన్నారు. ఇప్పటికైనా ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఏం మాట్లాడుతాడో ఆయనకే అర్థం కాదన్నారు. హుందాతనం లేకుండా.. ఎన్నిసార్లు గెలిస్తే ఏం లాభం, ప్రజాప్రతినిధిగా ప్రజల్లోకి వచ్చాక ఈ విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ప్రసన్నవి ఎప్పుడూ స్వార్థపూరిత ఆలోచనలేనని వాడుకోవడం, వదిలేయడం, పొగడటం, తిట్టడం, మళ్లీ అవసరమైతే కాళ్లు పట్టుకోవడం మొదటి నుంచి ప్రసన్న నైజమని చెప్పారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైసీపీలో ఉన్నప్పుడు పొగడ్తలతో ముంచెత్తాడని, హోమాలు చేయించి దానకర్ణులని, ఆదర్శ దంపతులని పొగడ్తల వర్షం కురిపించాడని అన్నారు. అదే నోటితో ఒక మహిళా ఎమ్మెల్యేని నోటికొచ్చినట్టు మాట్లాడటం చాలా దుర్మార్గమన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఒళ్లు కొవ్వెక్కి మాట్లాడినట్టుగా ఉందన్నారు. భార్యాభర్తల మధ్య విభేధాలు సృష్టించి విడగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని అది మర్యాద కాదన్నారు. ప్రసన్న చరిత్ర చూస్తే 1996లో లక్ష్మీపార్వతిలో చెంతన చేరి చంద్రబాబు నాయుడిని ఇంటి కెళ్లి కొడతానని మాట్లాడాడని ఎన్నికల్లో లక్ష్మీపార్వతి పార్టీకి సున్నా సీట్లు రాగానే ప్లేటు పిరాయించి చంద్రబాబు కాళ్ళు పట్టుకున్నాడని వివరించారు. షర్మిల పాదయాత్ర చేసిన సమయంలో బుచ్చిరెడ్డిపాళెం మీటింగులో చంద్రబాబు నాయుడిని చెట్టుకు కట్టేసి కొట్టాలని మాట్లాడాడని తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి నా తల్లిదండ్రుల గురించి నీచమైన వ్యాఖ్యలు చేసినప్పుడు ప్రసన్న నోరు తెరవలేదన్నారు. నా తల్లి ఆయనకు మేనత్త.. ఆమెను కించపరిచేలా మాట్లాడినా కూడా మౌనంగా కాకాణిని సమర్థించిన దుర్మార్గుడన్నారు. చేసిన పాపాలకు కాకాణి జైలులో ఉండగా పెద్దిరెడ్డి నుంచి సజ్జల వరకూ వైసీపీ నాయకులు అందరూ వచ్చి వెళుతున్నారే తప్ప ఒక్కరు కూడా నా పేరు ఎత్తలేదన్నారు. ఒక్క ప్రసన్న కుమార్ రెడ్డి మాత్రమే కుటుంబ సమేతంగా కాకాణి ఇంటికెళ్లి గంటల తరబడి కూర్చుని బయటకు వచ్చి నన్ను, నా కుమారుడిని జైల్లో వేయిస్తానని బలుపు మాటలు మాట్లాడాడని తెలిపారు. చంద్రమోహన్ రెడ్డి దగ్గర నుంచి చంద్రబాబు నాయుడు వరకు అందరినీ నోటికొచ్చినట్టు మాట్లాడినా మేం ఓర్చుకున్నాం కానీ మహిళా ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమన్నారు.

ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని నోరు కొంచెం అదుపులో పెట్టుకోవాలని ప్రసన్నకు హితవు పలికారు. సమావేశంలో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, పొదలకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్‌బాబు, రాష్ట్ర టిడిపి నాయకులు బొమ్మి సురేంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు హామీలతో చంద్రబాబు మభ్య పెడుతున్నారు

**చంద్రబాబు చేస్తున్న మోసాలపై రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో ఆవిష్కరణ : ఎంపీ మిథున్‌రెడ్డి ఆరోపణ**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నాడనిఎంపీ మిథున్‌రెడ్డి విమర్శించారు. మంగ ళవారం డియర్ ఉత్తమ్ హోటల్లో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్ కోడ్‌ను వైఎస్ఆర్సిపి నేతల తో కలిసి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయాలను, అలాగే వైసిపి నేతలపై పెడుతున్న అక్రమ కేసులు వారి ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతున్న విధానాలను వైఎస్సార్సీపీ నేతలు ప్రజలకు వివరించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా చంద్రబాబు తీరు మారలేదని ఒక అబద్ధాన్ని కప్పిపుచ్చుకోవడానికి మరో అబద్ధం చెబుతూ ప్రజలను నిలువున దగా చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు పెంచడం కూటమి నేతలు సిండికేట్లుగా మారి ప్రజాధనాన్ని దోచుకు తినడం మనమంతా చూస్తున్నామన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేలా రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో వైఎస్ఆర్ సీపీ ప్రజల్లోకి వెళుతుందన్నారు. ప్రతి ఒక్కరి స్మార్ట్ ఫోన్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి చంద్రబాబు మేనిఫెస్టో డౌన్లోడ్ చేసి కూటమి ప్రభుత్వ మోసపూరిత విధానాలను ఎండగడతామన్నారు. ప్రభుత్వంలోకి రాకముందు చంద్రబాబు ఏం చెప్పాడు ఇప్పుడు ఏం మాట్లాడుతున్నాడో ఆయన మోసపు మాటలు విని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. 40 శాతం ఓటింగ్‌తో అత్యధిక జనాధరణ కలిగిన పార్టీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు ఉందన్నారు. నెల్లూరు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ సీపీకి కేడర్ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలకు స్వచ్ఛందంగా వస్తున్న ప్రజలను చూస్తున్న ప్రతి ఒక్కరికి ఈవిషయం అర్థమవుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి చేస్తున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేకే కూటమినేతలు జగన్మోహన్ రెడ్డి పర్యటనలను అడ్డుకుంటున్నారన్నారు. ఇది ఎంతో కాలం చెల్లదని కూటమి ప్రభుత్వానికి అర్థమయిందని అందుకే వారు జగన్మోహన్ రెడ్డి పర్యటన అంటేనే భయపడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరీగా మురళి, సంజీవయ్య, నేదురుమల్లి కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులకు ప్రసన్న వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధరరెడ్డి**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాజకీయ విమర్శలు చేయాలి కానీ.. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం సరికాదని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధరరెడ్డి పేర్కొన్నారు. వేమిరెడ్డి దంపతులపై వైసీపీ నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కేవలం ప్రసన్నకే కాదు ఎంతో మంది నాయకులకు విపిఆర్ ఆర్థికంగా ఎంతో సహాయం చేశారన్నారు. ఎన్నికలకు 15 రోజులు ముందు కూడా వేమిరెడ్డి దంపతులు శివపార్వతులని కొనియాడిగిన ప్రసన్న.. నేడు జుగుప్సాకారంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన గంధం మహోత్సవం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగలో అతి ముఖ్యమైన ఘట్టమైన గంధంమహోత్సవం సందర్భంగా భద్రత ఏర్పాట్లు, పోలీసు బందోబస్తును స్వయంగా జిల్లా ఎస్పీ పరిశీలించి తగు సూచనలు చేశారు. గంధం మహోత్సవం పోలీసు బందోబస్తు నిఘా నీడలో ఆదివారం అర్ధరాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పర్యవేక్షిస్తూ నిర్వహించారని సోమవారం ఆయన తెలియజేశారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని గంధం ఊరేగింపు ప్రారంభం నుండి బందోబస్త్ సెక్టార్లులు, ఊరేగింపులను, పూర్తయ్యే వరకు అనుక్షణం పర్యవేక్షిస్తూ అధికారులకు తగు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్, రద్దీ, అత్యవసర సమయాలలో వినియోగించుకునేలా స్ట్రైకింగ్ ఫోర్స్, కంటిన్ జెన్సీ 200 మంది సభ్యులతో ఏర్పాటు చేసామన్నారు.బారాషాహిద్ దర్గా, స్వర్ణాల చెరువు వద్ద పతిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా రొట్టెల పండుగ కొనసాగుతుందని, మిగిలిన రోజులు కూడా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. అంతేకాకుండా తమకి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, పోలీసు అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోహార్.. వైఎస్సార్

*(మొదటి పేజీ తరువాయి)*



పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 300 మంది హాజరై జోహార్ వైయస్సార్ నినాదాలతో రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు వెంకటరెడ్డి, కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి అందించిన సేవలు ఎనలేనివన్నారు. 108, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చయాని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఈ రాష్ట్రానికి అందించిన సంక్షేమ, అభివృద్ధి పాలనను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆ మహానేత సేవలను స్మరించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, 108, 104 సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గ ప్రజలకు అందించారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రజలు ఆయన్ని దైవంగా కొలుస్తున్నారన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ గత వైసిపి ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పాలన అందించారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలతో సాగిన జగన్మోహన్ రెడ్డి పాలనను ఈరోజు రాష్ట్రంలో ప్రజలందరూ కోరుకుంటున్నారని, త్వరలో అది సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, జిల్లా అనుబంధ సంఘాల నేతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంస్కార రహిత ప్రసన్నను ప్రజా జీవితం నుంచి బహిష్కరించండి

*(మొదటి పేజీ తరువాయి)*

అడిషనల్ ఎస్పిని కలిసిన వారిలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తిప్పిరెడ్డి మమతా రెడ్డి, తెలుగు మహిళా విభాగం రూరల్ అధ్యక్షురాలు తోట శోభారాణి, ప్రధాన కార్యదర్శి పట్నం అరుణమ్మ కో- క్లస్టర్ ఇన్చార్జి విష్ణు ప్రియ, కార్పొరేటర్ జ్యోతి ప్రియా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి తదితరులు ఉన్నారు.

# రొట్టెల పండుగకు భారీగా తరలివచ్చిన భక్తులు






**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు భక్తులు పోటేత్తారు. మంగళవారం సుమారు నాలుగులక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎండ బాగా వున్నప్పటికీ భక్తుల రద్దీ కొనసాగింది. ఇప్పటివరకు 10 లక్షలకు పైగా భక్తులు రొట్టెల పండుగకు విచ్చేసినట్లు అధికారులు అంచనా వేశారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం.. కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరిం చడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ఉద్యోగం వివాహం సంతాన రొట్టెలకు డిమాండ్ పెరిగింది. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**పోలీసు కంట్రోల్ రూం సేవలు అద్భుతం**

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలూ అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. భక్తులు పోగొట్టుకున్న పర్సులను అందిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో సుమారు 100 మందికి పైగా తప్పిపోయిన వారిని గుర్తించి వారి సంబంధికులను అప్పగించారు. దీంతో పోలీసు కంట్రోల్ రూం సేవలను అందరూ శభాష్ అని మెచ్చుకుంటున్నారు.

**పారిశుధ్య సిబ్బంది సేవలకు సలాం..**

దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ నందన్, హెల్త్ ఆఫీసర్ చైతన్య ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

**సౌకర్యవంతంగా వైద్య శిబిరాలు..**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్‌ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం భక్తులను అంబులెన్స్‌ల ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నారు. మూడురోజుల్లో సుమారు 3 వేల మంది పైగా భక్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుజాత తెలిపారు.









**అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ సిబ్బంది..**

స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**భక్తులందరికీ ఉచిత అన్నదానం ఏర్పాటు..**

రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని దర్గా కమిటీ, వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 40 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేయగా, రెండోరోజు 40 వేలమంది కి, మూడో రోజు 50 వేలమందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో యువజన విభాగం ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కేక్ కటింగ్, రక్తదాన శిబిరం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం నేతలు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి యువజన విభాగం నేతలతో కలిసి కేక్ కట్ చేసి వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువతను చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఊటుకూరు నాగార్జున మాట్లాడుతూ.. మనందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకుడు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ని అన్నారు. ఆయన జీవితమే ఒక ఉద్యమంని ప్రజల కష్టాలను తెలుసుకొని సంక్షేమ పాలన అందించిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, రైతు బీమా, విద్యార్థులకు విద్యా భద్రత అందించిన ప్రజా నాయకుడిని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ఉన్న నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో వైసీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అనుచిత వాఖ్యలు

# ఖండించిన టీడీపీ, జనసేన నేతలు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసిపి నేత ప్రసన్న వ్యాఖ్యలను టిడిపి, జనసేన నేతలు ఖండించారు. తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి టిడిపి మహిళా నాయకులు పనబాక భూలక్ష్మి, కప్పిర రేవతి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసి తమ సంఘీభావం తెలియజేశారు. అనంతరం జనసేన నెల్లూరు సిటీ ఇంచార్జ్ దుగ్గిశెట్టి సుజయ్ బాబు, సర్వేపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ సురేష్, సివిల్ సప్లై స్టేట్ డైరెక్టర్ ఈశ్వరి, జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, దాసరి ప్రియా సోజన్య, షేక్ ఆలియా, సిటీ కార్యదర్శి శ్రీనివాసరావు, సిటీ అధ్యక్షురాలు కోలా విజయ లక్ష్మి, తదితరులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని కలిసి తమ సంఘీభావం తెలియజేశారు.

# రొట్టెల పండుగ నిర్వహణలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ మూడవరోజు ఘాట్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను షిఫ్ట్‌ల వారీగా సిబ్బంది నిర్వహిస్తున్నారు. భక్తులు రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువు తీరం వెంబడి ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఘాట్ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉంచి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నేతృత్వంలో మంగళవారం అధికారులు, సిబ్బంది 24 గంటల పాటు పర్యవేక్షిస్తున్నారు. బారాషహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలలో నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షిస్తూ మరుగుదొడ్లు తాగునీరు సౌకర్యాలను కల్పిస్తున్నారు. స్థానిక మాగుంట లేఔట్ సైన్స్ పార్క్ ప్రాంతంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికులు ప్రాంగణాన్ని షిఫ్ట్ వారిగా డ్యూటీ చేస్తు శుభ్రం చేసుకున్నారు .బారాషహీద్ దర్గా ప్రాంగణంలో జరుగుతున్న రొట్టెల పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉంచేందుకు కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పర్యవేక్షణలో మరుగుదొడ్లు, స్నానాల వాటిక,




తీరం వెంబడి ఘాట్ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లడం, దోమల మందు పిచికారి చేసే కార్యక్రమాలను పారిశుద్ధ్య సిబ్బంది క్రమం తప్పకుండా చేపడుతున్నారు. రొట్టెల పండుగ మూడవరోజు షిఫ్ట్ డ్యూటీలో వివిధ ప్రాంతాలలో సిబ్బంది బ్లీచింగ్ చల్లుతున్నారు. ఈవిధంగా రొట్టెల పండుగ సందర్భంగా దర్గా ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు, సిబ్బంది తగు ఏర్పాట్లు చేస్తున్నారు. రొట్టెల పండుగ సందర్భంగా దర్గా ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు.

# జనార్ధనపురంలో సుపరిపాలన తొలిఅడుగు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం జనార్ధనపురం పంచాయతీలో మండలం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సారధ్యంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి వివరిస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామస్తులు మాట్లాడుతూ మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఈ ప్రభుత్వం లో అభివృద్ధి సంక్షేమ పథకాలకు కొదవలేదు, అన్ని పథకాలు అందుతున్నాయి అంటూ, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సారథ్యంలో ఉదయగిరి సిరుల గిరిగా అభివృద్ధి చెందుతుంది అని చెందుతుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, తాళ్లూరి మాధవ, గ్రామ కమిటీ అధ్యక్షులు, నల్లపునేని నాగేంద్ర, కిలారి మాలకొండయ్య, కిలారి కొండయ్య,బూత్ కన్వీనర్ కర్నాటి మోహన్ రావు, నల్లపు నేని నాగ మల్లేష్ రావుపాలడుగు చిన మాల్యాద్రి, కర్నాటి వెంకయ్య, కర్నాటి పుల్లయ్య, కుక్క పల్లి గోపి తదితరులు ఉన్నారు.

# రొట్టెల పండుగకు మూడో రోజు పోటెత్తిన భక్తులు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రొట్టెల పండుగకు మూడో రోజు బారీగా వచ్చిన భక్తులు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాలు, సూదూర ప్రాంతాల నుంచి భారీగా విచ్చేసిన భక్తులు, క్యూ లైన్లలో బారులు తీరిన భక్తులు. స్వర్ణాల చెరువు 9 ఘాట్ల వద్ద కిక్కిరిసిన భక్తులతో కిటకిట లాడింది. ఉద్యోగం, వివాహం, సంతాన రొట్టెలకు డిమాండ్.దర్గాలో విస్తృతమైన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులు. 24 గంటలు శ్రమిస్తూ, దర్గాను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులు.











## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, 76వ జయంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రమైన ఏఎస్ పేట లో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఏఎస్ పేట మండల వైసీపీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మల సూచనలతో మండల యువజన విభాగ అధ్యక్షులు కేతు బోయిన రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ పేట లోని బస్టాండ్ సెంటర్లో ఉన్న వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఆత్మకూరు నియోజక వర్గం వైసిపి మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ సంధాని భాష, మండల వైసీపీ యూత్ విభాగ నాయకులు కేతు బోయిన రమేష్, పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పీ.ముజీర్ వైసీపీ కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** బారా షహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ కు విచ్చేసిన రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను స్వర్ణాల చెరువు వద్ద నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్, వార్డు సచివాలయాల కార్యదర్శులు పలువురు కలిశారు. నెల్లూరు స్వర్ణాల చెరువులో రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి లోకేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగుండాలని ఆరోగ్య రొట్టెను సోమవారం పట్టుకున్నారు. ఈసందర్భంగా స్వర్ణాల చెరువు వద్దకు చేరుకున్న నారా లోకేష్ కు నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ స్వాగతం పలికి కలిశారు. అదేవిధంగా రొట్టెల పండుగ సందర్భంగా దర్గా వద్ద విధి నిర్వహణలో ఉన్న వార్డు సచివాలయం కార్యదర్శులు పలువురు లోకేష్ కలిశారు. వివిధ ప్రాంతాల నుంచి బారాషాహీద్ దర్గాకు వస్తున్న భక్తులకు విశిష్ట సేవలు అందిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌తోపాటు, నగరపాలక సంస్థ అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులను నారా లోకేష్ కలిసి చిరునవ్వుతో పలకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారికి సూచించారు.

## తాటికొండ నవీన్ 54వ రక్తదానం




**కొండాపురం, మేజర్‌న్యూస్ :** సాయిపేట మాజీ సర్పంచ్, భీమవరప్పాడు మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు, నెల్లూరు జిల్లా టెలికాం సలహా సభ్యులు, కొండాపురం మండలం మాజీ కన్వీనర్ తాటికొండ రామమూర్తి 4వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కొండాపురం మండలం రెడ్‌క్రాస్ కన్వీనర్ లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ కావలి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు 54 వ సారి రక్తదానం చేసారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో రక్తం అవసరమైన వారికి రక్తదాతలను ఎర్పాటుచేస్తూ ప్రాణాలను కాపాడుతున్నాడు. 4వ వర్ధంతి సందర్భంగా తాటికొండ నవీన్ మాట్లాడుతు లైఫ్ లైన్ ఫౌండేషన స్థాపించారని ఆయన ఆధ్వర్యంలో అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించాము. ప్రతి సంవత్సరం తమ తండ్రి వర్ధంతి సందర్భంగా వివిధ సేవాకార్యక్రమాలు చేస్తున్నాం. మంగళవారం తమ తండ్రి 4వ వర్ధంతి సందర్భంగా కావలి రెడ్ క్రాస్ నందు రక్తదానం చేసానని అన్నారు. ఈ కార్యక్రమలలో జయ ఉష స్కూల్ కరస్పాండెంట్ వెంకట్రావు రెడ్‌క్రాస్ సిబ్బంధి పాల్గొన్నారు

# ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ కరెంట్ ఆఫీస్ సెంటర్ నందు వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం ఆనం విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత మహా నాయకులు రాష్ట్ర నాయకులు అన్ని వర్గాలు అభిమానించి, ఆరాధించినటువంటి వ్యక్తి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అందరూ కూడా వారికి నివాళులర్పించి వారిని స్మరించుకోవడం జరిగింది. అలాగే ఒక వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ప్రజలకు, రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడాలో, ఏ విధంగా ఉపయోగపడకూడదు ఒక దిక్సూచికగ ఈ దేశానికి చూపించిన మహా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ కావచ్చు, రైతులకు ఉచిత కరెంట్ కావచ్చు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కావచ్చు ఇంకా ఎన్నో పథకాలను బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా తీసుకొచ్చిన మార్పులు ఏవైతే ఉన్నాయో అవి ఈరోజు కే కాకుండా భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా చూపించగలిగిన వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని తెలియజేశారు. దివంగత నేత ప్రస్తుతం ఆయన లేకపోయినా ఆయన చూపించిన మార్గంలో మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని వారి వెంట మేమంతా ఉండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకుని వచ్చేంతవరకు కార్యకర్తల శ్రమిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం, నెల్లూరు రూరల్ మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోవూరు ఎమ్మెల్యేపై.. మాజీ ఎమ్మెల్యే దిగజారుడు వ్యాఖ్యలు సరికాదు

## టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచలబాబు యాదవ్



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పైన మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా చేసిన వాక్యాలు ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనంగా ఉన్నాయని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ. పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ ఆక్షేపించారు. మంగళవారం ఆయన. విడుదల చేసిన ప్రకటనలోని వివరాలిలా ఉన్నాయి. వైసీపీ నాయకులకు మహిళలను అవమానపరచడం అమావాయితీగా మారిందని.. గతంలో కూడా శాసనసభలో ఆనాటి వైసీపీ ఎమ్మెల్యే అవమానకరంగా మాట్లాడటం నేడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పైన ప్రసన్న కుమార్‌రెడ్డి తప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రసన్న కుమార్ రెడ్డి కోవూరు నియోజకవర్గం ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదు కానీ ఎమ్మెల్యేగా గెలిచిన ఒక్క సంవత్సరంలోనే వేమిరెడ్డి ప్రశాంతమ్మ కోవూరు నియోజవర్గ రూపు రేఖలనే మారుస్తూ ఎటువంటి అవినీతికి తావులేకుండా కోవూరు నియోజకవర్గంలో పంట కాలువలను తమ సొంత నిధులతో మరమ్మత్తులు చేసి కొన్ని వేల ఎకరాల పంట సాగుకు స్వీకారం చుట్టి రైతులు ప్రశాంతమ్మని అభినందిస్తున్నారు. అలాగే కోవూర్ షుగర్ ఫ్యాక్టరీని ఒక పరిశ్రమగా మార్చుటకు శ్రీకారం చుట్టారన్నారు. కోవూరు నియోజకవర్గం శాశ్వత అభివృద్ధికి కంకణం కట్టుకొని అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మని కల్ల బొల్లి మాటలతో విమర్శలు చేస్తే ప్రసన్న కుమార్ రెడ్డికి పుట్టగతులు ఉండవని మహిళలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# డాక్టర్ వైయస్సార్ పరిపాలనలో అభివృద్ధి

## బ్రహ్మదేవం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో అభివృద్ధి ఎంతో జరిగిందని ఆయన పాలన ఒక చరిత్రని బ్రహ్మదేవం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ 76వ జయంతి వేడుకల కార్యక్రమాన్ని వైయస్సార్ విగ్రహం వద్ద పార్టీ నాయకత్వం ఘనంగా చేసింది. వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేశారు. జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్, బషీర్ సాహెబ్, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మైనార్టీ నాయకులు మస్తాన్ మాట్లాడారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన మహా నేత వైయస్సార్ అన్నారు. ఆయన జయంతి కార్యక్రమం జరుపుకోవడం కార్యకర్తల అదృష్టమన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం పని చేస్తామని మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై చట్టాలతో గట్టి చైతన్యం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం ఎర్రగుంట గ్రామంలో జూలై 8న బాల్యవివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనసుజున్ మేడం సూచనల మేరకు, సిడిపిఓ వి.విజయలక్ష్మి అధ్యక్షతతో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్వకేట్ ఎన్.ప్రశాంతి పాల్గొని చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ యాక్ట్ 2006, పాక్సో యాక్ట్ 2012, పోష్యాక్ట్ 2013పై ప్రజలకు చట్టపరమైన అవగాహన కల్పించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళల హెల్ప్‌లైన్ 181, సైబర్ నేరాల కోసం 1930 వంటి అత్యవసర నంబర్లను వివరించారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, శిక్షలు, జరిమానాలపై స్పష్టంగా తెలియజేస్తూ ఈ చెడు పద్ధతిని నిర్మూలించేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# 34వ వార్డులో సుపరిపాలనకు తొలిఅడుగు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో 34వ వార్డు టిడిపి ఇంచార్జ్ మలిశెట్టి దంపతుల ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపుమేరకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వార్డు కార్యకర్తలు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అలాగే వార్డులో వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా ఈ సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమానికి నాంది పలికారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సూరిశెట్టి రామకృష్ణ, వార్డు ప్రధాన కార్యదర్శి, యూనిట్ ఇన్చార్జి వెలగపూడి సుందర్ శ్రీనివాస్, యూనిట్ కో కన్వీనర్ పట్నం శివ బూత్ కన్వీనర్ కుంభగిరి రామయ్య 34వ వార్డు బిజెపి ఇన్చార్జ్ సుందర్ శెట్టి సుజయ్, వార్డు నాయకులు కుంభగిరి మాలి, వెంకటేష్, లక్ష్మి, షేక్ సుమయ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుపారిపాలన చంద్రన్నతోనే సాధ్యం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఉదయగిరి నియోజకవర్గం కాకర్ల సురేష్ సూచనలతో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం జలదంకి మండలంలోని జమ్మలపాలెం గ్రామంలో సింగమనేని మనోజ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లడం జరిగింది.ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, పరిపాలన యొక్క అభిప్రాయం ప్రజలను అడిగి తెలుసుకుని వారికి కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు తోనే సుపరిపాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలపాలెం టీడీపీ నాయకులు ప్రభాకర్, చిన్న, మందపల్లి చిరంజీవి, చందు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# డోర్ టు డోర్ కలెక్షన్ పై అవగాహన



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు గానుగపెంట గ్రామపంచాయతీ పరిధిలోని ఆదిమూర్తి పురం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కలెక్షన్ గురించి ప్రజలలో ఎంపీడీవో ఆదినారాయణ ప్రజా ప్రతినిధులు మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు సమక్షంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, నాయకులు ఐతా వెంకటేశ్వర్లు, పాటిబండ్ల వేణు, గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్ గురవయ్య పాల్గొన్నారు.

# వైఎస్‌ను భగవంతునితో సమానంగా ఆరాధిస్తారు

- గొప్ప ప్రజా నాయకుడు వైయస్సార్
- వైసీపీ రాపూరు మండల కన్వీనర్ బొడ్డు మధుసూదన్ రెడ్డి
- ఘనంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**రాపూరు, మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు భగవంతునితో సమానంగా ఆరాధిస్తారని, మాటతప్పని మడమతిప్పని గొప్ప ప్రజానాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాపూరు మండల కన్వీనర్ బొడ్డు మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాపూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న మహానేత విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ మండల సీనియర్ నాయకుడు దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి తో కలసి బొడ్డు మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బొడ్డు మధుసూదన్ రెడ్డి,దందోలు నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గొప్ప రాజకీయ దురంధరుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.పల్లెలకు వైద్యాన్ని చేరువచేసి ప్రజల ప్రాణాలను రక్షించిన గొప్ప నాయకుడు అతను అని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా మేలైన వైద్యాన్ని అందించిన ఘనత ఆయనదని కొనియాడారు. వైయస్ పాలనలో పేద ప్రజలు అడిగిన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు లభించాయని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుతీరులో నాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన మార్కు మరి ఎవరికి సాధ్యం కాదని కొని యాడారు. ఈ కార్యక్రమంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో డాక్టర్ ఖాదర్ బాషా, వంకేవోలు కోటేశ్వరరెడ్డి, ఏటూరి మురళి రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పిచ్చి రెడ్డి, గౌస్ పీర్, పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు దివంగత మహానేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం నందు డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు బండ్ల రాజేంద్ర ప్రసాద్, గ్రామ నాయకులు తుమ్మల కిరణ్ రెడ్డి, జానా మస్తానయ్య, వెంకటేష్, అంకయ్య, నాని,రొంకటి శీనయ్య, మురళి, నారాయణ,షైక్.మస్తాన్, మువ్వల వెంకటేశ్వర్లు, తులసి శివయ్య, బండి హాజరత్, తిరపతి, గల్లా వెంకయ్య, మైలా రాంకుమార్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# జననేతకు ఘన నివాళి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మండల కేంద్రమైన జలదంకి లో వైసీపీ మండల కన్వీనర్ ఇస్కా మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ వైసిపి అభిమానుల మధ్య భారీ కేక్ ను కట్ చేసి అందరికీ మంచి పెట్టారు. ఈ సందర్భంగా ఇస్కా మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైయస్సార్ అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ తో నిరుపేద కుటుంబాల విద్యార్థులను ఉన్నత చదువులు చదివించి వారి కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత వైయస్సార్ దే అన్నారు. ఆరోగ్యశ్రీ తో ఎన్నో పేద గుండెలను ఆగిపోకుండా, పేదల జీవితాలలో వైయస్సార్ వెలుగులు నింపారన్నారు. కార్మికులు కర్షకులు తేడా లేకుండా వారికి ఆమోదయోగ్యమైన ఎన్నో పథకాలను రాష్ట్రంలో అమలు చేసి ఇప్పటికి వైయస్సార్ అందరి మనసులలో నిలిచారన్నారు. వైయస్సార్ తన యునిగా వైయస్ జగన్ అన్న తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగనన్నకు అండగా నిలుద్దామని పార్టీ నాయకులకు కార్యకర్తలకు మండల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండలం వైసీపీ నాయకులు మేదరమెట్ల శివ లీలమ్మ, తిప్పారెడ్డి, ఇందిరమ్మ, వాకా మహాదేవ రెడ్డి, సూరే వెంకట శేషారెడ్డి, కోర్సు పాటి రామిరెడ్డి, బాబుల్ రెడ్డి, అనిల్ రెడ్డి, బొచ్చు అనిల్ కుమార్ యాదవ్, దేవరపల్లి మధు రెడ్డి, కమతం సుబ్బారావు, రామాల రమేష్ రెడ్డి, అతిన శ్రీనివాసులు, గుమ్మలంపాటి సుబ్బారావు, మల్లికార్జున రెడ్డి, పేతురు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను ఖండించిన బొల్లినేని వెంకట రామారావు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావ తీవ్రంగా ఖండించారు. మహిళ అని కూడా చూడ కుండా సంస్కారరహితంగా మాట్లాడడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నేతలకు మహిళలపై అభిమానం లేదా గౌరవం ఎప్పటికీ లేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలినే పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలవడానికి వెళ్లిందని షర్మిలపై కూడా అసభ్య వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, వైసీపీకి సంస్కారాలే లేవని తీవ్రంగా విమర్శించారు. వైసీపీ అధినేత బాటలోనే ఆ పార్టీకి చెందిన మిగిలిన నాయకులు నడుస్తున్నారని పేర్కొన్నారు. మహిళల పట్ల వైసీపీ నేతలు ఏ విధమైన దృష్టితో ఉన్నారో ప్రజలకు మరోసారి బట్టబయలైందన్నారు. మహిళలను అవమానించే వాఖ్యలు చేసే నాయకులను ప్రజా జీవితంలోకి అనుమతించరాదని, అటువంటి నేతలను ప్రజలు బహిష్కరించాలని బొల్లినేని వెంకట రామారావు పిలుపునిచ్చారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దివంగత నేత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం భారీ కేకులు కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి మరణం లేని మహానేత అని నేటికీ ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచే ఉన్నారన్నారు పేద బడుగు బలహీన వర్గాల కోసం వైయస్సార్ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి పేదవాడు గుర్తించుకున్నారన్నారు ప్రతి పేదవాడు మెరుగైన ఆరోగ్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి కొన్ని లక్షల ఆపరేషన్లు కార్పొరేట్ వైద్యశాలలో చేయించి వారికి నూతన జీవితాన్ని ప్రసాదించారన్నారు అదేవిధంగా గ్రామీణ పేద ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడు కి వైయస్సార్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్తును అందించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు నేటికీ పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా వైయస్సార్ తెచ్చిన సంక్షేమం తొలగించే ధైర్యం ఎవరూ చేయలేరన్నారు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడన్నారు.వైయస్సార్ ఆశయాలు కొనసాగించేలా మరలా 2029 లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని మళ్లీ వైయస్సార్ పాలన కావాలంటే జగనన్న సీఎం కావాలన్నారు ఈ కార్యక్రమంలో కలిగిరి జడ్పిటిసి సభ్యులుపి మాల్యాద్రి, మాజీ ఏంపి చెర్మన్ అలీ, గానుగపెంట శ్రీనివాసులు, అక్కి భాస్కర్ రెడ్డి, కొండా రాజ, అక్కుల్ రెడ్డి, వాసుదేవరెడ్డి, కే.వెంకటరెడ్డి జిల్లా బీసీ నాయకులు దేగా వంశీ, మీసాల సుబ్బారాయుడు, సలీం, ఇత్తడి రమణ, యు. గురవయ్య, పెంచలయ్య, కప్ప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమం సాధిస్తున్న కూటమి సర్కార్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రాన్ని ఓవైపు అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఓవైపు సూపర్ సిక్స్ వచ్చిన హామీలను ప్రజలకు అందిస్తూ ప్రజల మనలను పొందుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఆయన బాటలోనే రాష్ట్ర అభివృద్ధి, ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో అలాగే సంక్షేమ పథకాలతో పెరుగులెత్తిస్తున్న మన ఇంటి దైవం మంత్రి ఆనం రామనారెడ్డి సూచనలతో సోమవారం ఆత్మకూరులోని 20వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. మంత్రి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశీస్సులతో నిత్యం ప్రజల సమస్యలతో వార్డులు పనిచేస్తున్న కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆత్మకూరు మున్సిపాలిటీ కల్చరల్ కమిటీ అధ్యక్షులు నాగులూరి చిన్నయ్య. వార్డ్ అధ్యక్షులు గురునాథం శీనయ్య ఉపాధ్యక్షులు నాగులూరి పద్మ బూత్ కన్వీనర్ ప్రసాద్ కల్చరల్ కమిటీ కార్యదర్శి ఎన్ ప్రసాద్ రావు యువ నాయకులు జి.కళ్యాణ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలందరూ కూడా కూటమి పరిపాలన బాగుందని కితాబు ఇచ్చారు.

## దాడి చేశారని ఫిర్యాదు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** క్రికెట్ ఆటలో వచ్చిన వివాదం విషయంపై అడిగినందుకు తనపై అకారణంగా దాడి చేసి కొట్టారని ఏఎస్పేట మండలం కావలి ఎడవల్లి గ్రామానికి చెందిన కలికిరి శ్రీనివాసులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో రెండు రోజుల క్రితం తన కుమారుడు బాలాజీ, మరో యువకుడు కల్యాణ్ క్రికెట్ ఆటలో చెలరేగిన వివాదం తో బాలాజీ పై కళ్యాణ్ అనే యువకుడు క్రికెట్ బ్యాట్‌తో కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు అయితే ఈ విషయమై తన కుమారుడిని ఎందుకు కొట్టినావని కళ్యాణ్‌ను అడుగగా దురుసుగా ప్రవర్తిస్తూ కొడితే ఏమవుతుంది అంటూ నాన్న దుర్భాషలాడుతూ తను, అతని తండ్రి రమణయ్య, అతని తల్లి, ముగ్గురు కలిసి దౌర్జన్యంగా కొట్టినట్లు పేర్కొన్నాడు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు కావున పోలీసులు స్పందించి తనపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు కలికిరి శ్రీనివాసులు కోరారు.

# వ్యవసాయ రంగం దెబ్బ తినకుండా అండర్పాస్తులు నిర్మించాలి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సాగరమాల ప్రాజెక్టు నిర్మాణంలో వ్యవసాయ రంగ సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర నేతలు మిడతల రమేష్ రంగినేని కృష్ణయ్యలు సాగర్ మాల ప్రాజెక్టు డైరెక్టర్ చౌదరికి విజ్ఞప్తి చేశారు. నౌకాశ్రయాలను అనుసంధానం చేస్తూ జాతీయ రహదారులను (గ్రీన్ ఫీల్డ్ లో) పచ్చని పొలాల మధ్య నిర్మిస్తున్నారు. నాయుడుపేట మండలంలో పంట పొలాల మధ్యలో రోడ్డు నిర్మాణం జరుగుతోంది. రైతులు తమ భూములు సాగు చేసేందుకు రోడ్డు కనెక్టివిటీ నీ కోల్పోతున్నారు. రైతులు తమ భూములను బీడు పెట్టకోకుండా వ్యవసాయం చేసేందుకు వీలు కలిగేలా రహదారులలో అండర్పాస్ మార్గాలను ఏర్పాటు చేయాలని బిజెపి నేతలు ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. పోర్టులకు రోడ్డు కనెక్టివిటీలతోపాటు వ్యవసాయ రంగం కూడా సమాంతరంగా అభివృద్ధి చెందాల్సి ఉంది. జనావాసాలు దెబ్బతిన కుండ ఉండేందుకు గ్రీన్ ఫీల్డ్ లోనే సాగరమాల ప్రాజెక్టును నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.



వ్యవసాయ రంగం దెబ్బ తినకుండా వరి కోత మిషన్లు ట్రాక్టర్లు పంట పొలాలలోకి వెళ్లే మార్గాలను దృష్టిలో ఉంచుకొని సాగరమాల రోడ్డులను నిర్మించాలని బిజెపి నేతలు ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో సైదాపురం బస్టాండ్ సెంటర్ యందు ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజక వర్గం సైదాపురం మండలం మాజీ ఎంపీపీ, వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్ యాదవ్, ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని ఎనలేని ప్రజా సేవను గుర్తు చేసుకుంటూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ముందుగా సైదాపురం బస్టాండ్ సెంటర్ వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వైయస్సార్ నేతృత్వంలో కాంగ్రెస్ విజయం

వైయస్సార్ 2003లో చేసిన పాదయాత్ర ఆయన ప్రజల మనసును గెలుచుకున్న ఘట్టంగా నిలిచింది. దీని ఫలితంగా 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తన నిస్వార్థ సేవా ధోరణి, అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందిన వైయస్సార్ 2009లో రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిచారు. కానీ అదే ఏడాది సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ ప్రజలను విషాదంలో ముంచింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నారపు రవికుమార్ యాదవ్, సర్పంచ్ శారదా, ఉపసర్పంచ్ బోలిగర్ల శివకుమార్ యాదవ్, అబ్బిరాజు, యోగిరాజు, మోహన్ రావు, రాంగోపాల్ రెడ్డి, శివకుమార్ నాయుడు, ఓబులు నాయుడు, సాంబయ్య, సుధీర్, అనిల్, మాలకొండారెడ్డి, మల్లారపు పెంచలయ్య(రెడ్డి), కుంచం ఈశ్వరయ్య, కుంచం అనంతయ్య, రమేష్, బండి నాగేంద్ర, మండలంలోని పలు గ్రామాలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులంతా ఏకతాటిపైకి రావాలి : ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షాలు మాదిగ

**కావలి, మేజర్‌న్యూస్ :** దళితుల సమస్యల పరిష్కారానికి, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలన్నీ ఒకే తాటిపైకి రావాలని ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు భిక్షలు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జులై నెల 12వ తేదీన గుంటూరు జిల్లా, తాడేపల్లి వద్ద సి ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. మందకృష్ణ మాదిగ చేసిన వర్గీకరణ పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని ఆయన కృషి వల్ల ఇతర కులాలకు కూడా ప్రయోజనం కలిగిందని బిక్షాలు మాదిగ కొనియాడారు.దళితుల సమస్యలకు ఉమ్మడి వేదిక ద్వారానే పరిష్కారం లభిస్తుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. వర్గీకరణతో మంచి జరిగిందని భావించే ఎస్సీ ఉద్యోగులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చుని ఆయన స్పష్టం చేశారు.విడిపోయిన కులాలు, సంఘాలు ఒకే వేదికపైకి రావడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని సమాజంలో సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఉద్యోగి ఈ




కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన ఆహ్వానించారు. వర్గీకరణకు కీలక భూమిక పోషించిన మందకృష్ణ మాదిగకు సహకరించిన బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వర్గీకరణకు సహకరించిన ప్రభుత్వాలకు, నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, జాతీయ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, బెజవాడ పాపయ్య మాదిగ, మంద వెంకటేశ్వర్లు మాదిగ, అక్కిలిగుంట యేసు రత్నం, గంటా చంద్రశేఖర్, రావినూతల చిన్న రాములు, వేముల విజయ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికార సూచనలు సహాలు పాటించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో పంటలు సాగు చేసే రైతులు వ్యవసాయ అధికారుల సూచన సలహాలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ సూచించారు. ఆయన మంగళవారం మండలంలోని అప్పసముద్రం, గుడి నరవ రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నారుమడులు సాగు చేయు రైతులు చివరి దుక్కిలో నత్రజని, భాస్వరం, పొటాష్‌ఎరువులను వాడాలన్నారు. జింకు లోక నివారణకు నారుమడులలో లీటర్ నీటికి రెండు గ్రాములజి సల్ఫేట్ పిచికారి చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం, పచ్చిరొట్ట విత్తనాల ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినోద్, విహెచ్‌ఎ శేఖర్, వీపీఏ రహంతుల్లా, రైతుల పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధిపని కల్పించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పన్లు కల్పించాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా క్షేత్ర సహాయకులు మేట్‌లుకృషి చేయాలన్నారు. ప్రతికూలికి వందరోజుల పని దినాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న గిట్టుబాటు కూలి నగదు అందేలా చూడాలన్నారు. సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను 100 శాతం సాధించాలన్నారు. క్షేత్ర సహాయకులు పని ప్రదేశంలో అందుబాటులో ఉండి కూలీలకు కొలతలు కేటాయించి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. పనికి హాజరైన వారికి మాత్రమే మస్టర్లోనమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో క్షేత్ర సహాయకులు ఈసీలు పాల్గొన్నారు.

## వైభవంగా రొట్టెల పండుగ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పెద్ద చెరువులో మంగళవారం రొట్టెల పండుగను భక్తులు భక్త శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణం తోపాటు మండలంలోని దాసరిపల్లి, మాసాయిపేట, వెంగళరావు నగర్, బిజ్జంపల్లి, గండిపాళెం తదితర గ్రామాలకు చెందిన హిందూ, ముస్లిం భక్తులు అధికసంఖ్యలో పాల్గొని రొట్టెలు మార్చుకు న్నారు. ప్రధానంగా వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం రొట్టెలకు గిరాకీ ఏర్పడింది. ఈ సందర్భంగా పత్తర్‌బర్ దర్గాలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్నప్రసాద వితరణ కార్యక్రమంతో పాటు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# లక్ష్యాలను నూరు శాతం సాధించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైద్య సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శివకల్పన పేర్కొన్నారు. ఆమె మంగళవారం ఉదయగిరి పాత సామాజిక ఆరోగ్య కేంద్రం భవనంలోని వ్యాక్సిన్ గదిలో ఆశలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సహాయకులతో ఆశాడే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు అందించే వైద్య సేవలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆశాలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. ఈసమావేశంలో డిపిఎంఓ వెంకటేశ్వరరావు పాల్గొని లెప్రసీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు, వైద్య సేవల విషయాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమారి, హెచ్ఈ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు చెన్నయ్య, అంకమ్మ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో అమలు చేస్తున్నాం

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్ళలో అమలు చేస్తున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పంచాయతీ పరిధిలోని చిట్టేపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకంలో భాగంగా మంగళవారం ఆయన నిమ్మ మొక్కలను నాటారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మినీ గోకులాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిందు తుంపర్ల సేద్యం మొదలైందని అన్నారు ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నామని ఇతర కులాల వారికి 90శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ అందజేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకాన్ని రైతులు, రైతు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్య దక్షత, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొకటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందోన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ పెన్షన్లు, దీపం పథకం, తల్లికివందనం అమలు చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ నిధులు ఈ నెలలో రైతుల ఖాతాలో జమజేయబోతున్నామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్ రూ.4 వేలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 13 కోట్ల రూపాయలతో పంటకాలువల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం పొదలకూరు పట్టణంలో అభయ వీరాంజనేయ స్వామి ఆలయంలో కమ్మ జన సేవా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలలో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మీనాయుడు తో కలిసి పాల్గొన్న సోమిరెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొమ్మి సురేంద్ర, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, టిడిపి నాయకులు కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, కలిచేటి శ్రీనివాసులు రెడ్డి, బోగోలు భాస్కర్ రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయుడు, కొమ్మి చిరంజీవి నాయుడు, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


# ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైయస్సార్



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి డాక్టర్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వైయస్సార్ 76వ జయంతి వేడుకలను మండల కన్వీనర్ మండల తిరుపతి నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్ ఆధ్వర్యంలో మండల నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు మాట్లాడుతూ.. వైయస్సార్ ఒక వైద్యుడుగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. కింద స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్, రుణ మాఫీ, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.వైయస్సార్ అంటే నచ్చిన ప్రభుత్వం వచ్చిన వాటిని పక్కన పెట్టలేకపోయారని అన్నారు. రైతే రాజును చేయాలని ఉద్దేశంతో ఉచిత కరెంటు అందించాడు ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి వాగ్దానం చేసి అమలు చేసిన నాయకుడు వైయస్సార్ అని కొనియాడారు ఇలాంటి పాలన మరల కొనసాగాలంటే 2029లో వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసుకోవడం ద్వారా వైఎస్ఆర్ పాలన సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి సిద్దయ్య, నియోజకవర్గ బూత్ అధ్యక్షులు యర్రగుటి చెంచురెడ్డి, చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బొడ్డు వెంకటేశ్వర్లు రెడ్డి, అడుసు మల్లి సిసింద్రీ, దేవరపు మధు, నేలటూరి నాగరాజు, మనం మస్తానయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, పాలకొల్లు తిరపతి రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు నిరుద్యోగుల ఐక్యవేదిక కమిటి సభ్యులు

# మంత్రి లోకేష్‌కు వినతి



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** తెలుగుగంగలో అంతర్భాగమైన కండలేరు రిజర్వాయర్ ముంపు బాధిత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి.. వా రికుకుటుంబాల్లో వెలుగులు నింపాలని ముంపు నిరుద్యోగుల పోరాట ఐక్యవేదిక కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం నెల్లూరు నగరంలోని అనిల్ గార్డెన్‌లో కార్యకర్తల సమావేశం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన కండలేరు ముంపు బాధిత నిరుద్యోగ పోరాట ఐక్యవేదిక కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ.. కండలేరు నిర్వాసితులకు జీవో 98 ప్రకారం ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.

# పండ్ల మొక్కలను నాటిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దీర్ఘకాలిక పంటలపై మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా ప్రోత్సాహాలు అందిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 25వేల ఎకరాలలో ఒకే రోజు పండ్ల మొక్కలను నాటడమే లక్ష్యంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలం నందిగుంట గ్రామంలో కోట ఎరుకల రెడ్డి పొలంలో మంగళవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఏపీడి మృదుల, స్థానిక నాయకులతో కలసి పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం టార్గెట్ 759 ఎకరాలు కాగా ఈ ఒక్కరోజు 150ఎకరాలలో పండ్ల మొక్కలను నాటడమే లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాలలో ఉపాధి హామీ పథకం క్రింద మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ పథకం అర ఎకరాకు పైబడి ఐదు ఎకరాలు లోపల ఉన్న రైతులందరికీ వర్తిస్తుందన్నారు. మూడు సంవత్సరాలు విడతల వారీగా పండ్ల తోటలను బట్టి ఒక్కో పంటకు ఒక్కో విధంగా, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఒక్క ఎకరం నిమ్మ పంటకు సుమారు మూడు సంవత్సరాలకు కలిపి ఒక లక్షా నలభై ఐదు వేల రూపాయలు అందుతుందన్నారు. పండ్ల తోటలలో అంతర్గత పంటలు, వేసుకొని ఆదాయం పొందవచ్చు అన్నారు. అదేవిధంగా రైతుల అనుమతితో ఫారం పాండ్స్‌ను తవ్వడం జరుగుతుందన్నారు. కనుక రైతన్నలు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లాభసాటి వ్యవసాయాన్ని పొందాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, జయంత్ రెడ్డి, సర్పంచ్ ఖాజారెడ్డి, ముంతా శ్రీనివాసులు యాదవ్, కొండపల్లి వెంకటేశ్వర్లు, దిండు నారాయణ, వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఈసీ కృష్ణారావు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజరాజేశ్వరి దేవి ఆలయంలో ప్రదోషకాలం పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఉప ఆలయమైన శ్రీ మీనాక్షి సమేత శ్రీ సుందరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు త్రయోదశి సందర్భంగా మంగళవారం సాయంత్రం ప్రదోషకాల పూజ శ్రీ సుందరేశ్వర స్వామి వారికి నందీశ్వరునికి అభిషేకము అత్యంత వైభవంగా జరిగినవి. ఈ కార్యక్రమాలన్నీ అర్చకులు వేద పండితులు ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# కోర్కెలసాధనకై మున్సిపల్ కార్మికుల ధర్నా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటియుసి అనుబంధ ఏపి మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ నాయకులు, కార్మికులు సోమవారం ఆత్మకూరులో ధర్నా నిర్వహించారు. వారు ర్యాలీగా మున్సిపల్ కార్యాలయంకు చేరుకొని అక్కడ గంటపాటు ధర్నా నిర్వహించిన అనంతరం మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌కు వినతిపత్రం అందజేసి వివరాలు తెలిపారు. మున్సిపల్ ఇంజనీరింగ్ ఒప్పందకార్మికులకు వేతనాలు పెంచాలని, వారందరికీ సంక్షేమపథకాలు వర్తింపజేయాలని, పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ బకాయిలు విడుదలచేయాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనకోసం జూలై3నుండి14వతేదీవరకు ఆందోళనలు చేపట్టనున్నామని, 15వతేదీ ఛలోవిజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఇంజనీరింగ్‌కార్మికులు, పార్క్‌కూలీలకు, ఆఫీస్‌సిబ్బందికి, టౌన్‌ప్లానింగ్ సిబ్బందికి కేటగిరీలవారీగా 21వేలు, 24500 వేతనాల జివోనెంబరు36 ప్రకారం పెంచి ఇవ్వాలని వారు కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డిఏలు, రిటైర్డ్‌అయినవారికిగ్రాట్యుటిని ప్రభుత్వం వెంటనే విడుదలచేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్




ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికీ సంక్షేమపథకాలు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ స్వీపర్లకు కనీసవేతనంగా 21వేలు ఇవ్వాలని వారు కోరారు. ఇందుకోసం తమ కార్యాచరణలో భాగంగా ఈనెల11వతేదీన కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, గేట్‌మీటింగ్‌లు, 15వతేదీన ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చెర్లోయడవల్లి, మురుగుళ్ళల్లో పొలంపిలుస్తోంది



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లి, మురుగుళ్ళ గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పైర్లు పరిశీలించి క్షేత్రపరిశీలన కూడా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో రైతులనుద్దేశించి కిషోర్‌బాబు ప్రసంగిస్తూ ఖరీఫ్2025-26కుగాను ప్రతి గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడిల గురించి ఆయన వివరించి ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్థుతం అందిస్తున్న పచ్చిరొట్ట పైర్ల విత్తనాల వివరాలను ఆయన వివరించారు. అన్నదాతసుఖీభవ, పిఎంకిసాన్‌పథకం, మట్టినమూనాల సేకరణ గురించి ఆయన వివరించారు. వరినార్లను, నాట్లను ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతిరైతు తప్పనిసరిగా పంటసాగుదారులహక్కుపత్రంను సంబంధిత విఆర్వోలవద్ద పొందాలని ఆయన సూచించారు. సబ్సిడి విత్తనాలు, పంటలభీమా, ప్రకృతివైపరీత్యాలవలన పంటనష్టపోతే పరిహారం, అన్నదాత సుఖీభవ తదితరాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు. రైతులకు సబ్సిడితో జిప్సమ్ ఇస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో విఏఏలు వి.ప్రత్యుష, స్వప్న, చెర్లోయడవల్లి, మురుగుళ్ళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏడాదిలోనే ప్రజలకు సురిపాలన, అభివృద్ధి : పులిమిశైలజారెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఏడాదిలోనే అనూహ్య అభివృద్ధి, సంక్షేమం సాధించిన కూటమిప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించిందని రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు పులిమి శైలజారెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపు, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో సోమవారం ఆత్మకూరు పట్టణంలోని 15వవార్డుపరిధిలో ఇంటింటా పర్యటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుదేశం నాయకులతో కలిసి ఆమె ఇంటింటికెళ్ళి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమకార్యక్రమాలు, ఎన్నికలనాటి హామీల అమలు, సాధిస్తున్న అభివృద్ధిని వివరించే కరపత్రాలను ఆమె ఇంటింటా ప్రజలకు అందజేసి వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన మరునాటినుండే అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్‌పెంపు, ఉచితగ్యాస్, తల్లికివందనం, మెగాడిఎస్‌సి తదితరాలు అమలుచేశారని, ఈనెలలో అన్నదాతసుఖీభవ పథకంద్వారా నిధులను రైతులకు ఇవ్వనున్నారని, వచ్చేనెలలో మహిళలకు ఉచితబస్‌సౌకర్యం కల్పించనున్నారని, మిగతా పథకాలను కూడా త్వరలో అమలుచేస్తారని, ఈఏడాదిలోనే అమరావతిరాజధాని నిర్మాణం, పోలవరం



ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమైందని, గుంతలులేని రోడ్లుగా మార్చారని, గ్రామాల్లో సిమెంటురోడ్లు వేశారని, ఆత్మకూరు నియోజకవర్గంలో రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనూహ్యంగా అభివృద్ధి సాధిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అధికారంలోరి వచ్చిన ఏడాదిలోనే జనమోదయోగ్యమైన సుపరిపాలన అందించామని శైలజారెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పి.సామ్రాజ్యం, మల్లిక జ్యోతి, ఎం.జ్యోతి, తలపల ప్రమీల, ఇండ్ల చంద్రకార్తిక్, కల్లూరు మోజెష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరవేడులో ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం ఆరవేడులో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సర్పంచ్ సూరం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్‌ఆర్ చిత్రపటానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి పాలన ప్రజారంజకమని, అన్నివర్గాల ప్రజలకు సంక్షేమఫలాలు అందించారని, పేదవర్గాలు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం, కార్పోరేట్ కాలేజిల్లో విద్యాభ్యాసం గావించేలా ఆరోగ్యశ్రీ, ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ పథకాలు అమలుచేశారని, రైతులకు ఉచిత విద్యుత్ అందించారని, రైతులకు సాగునీటి కోసం జలయజ్ఞం కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. ఆయన అందించిన సేవలు మరువజాలనివని ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గోగిరెడ్డి ఖాజారెడ్డి, వార్డుమెంబర్ కరేటి పెంచలరెడ్డి, వైసిపి కార్యకర్తలు వైద్యుల ఖాదర్‌మస్తాన్‌రెడ్డి, వైద్యుల మాధవరెడ్డి, మచ్చా భాస్కర్, రావూరు ఖాజావలి, చేజర్ల శ్రీనివాసులు, సింగారెడ్డి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు మెగా పిటిఎం సమావేశాలు నిర్వహించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు గురువారం మెగా పిటిఎం సమావేశాలు నిర్వహించాలని ఎంఈఓ 2 తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు సాధించిన ప్రగతిని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే విద్యా పథకాలు, సౌకర్యాలను వివరించాలన్నారు. తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలన్నారు.

## ఆత్మకూరు జాప్ అధ్యక్షుడుగా నరశింహులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్ట్ సి.హెచ్.నరశింహులు నియమితులయ్యారు. ఈమేరకు జాప్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నరేష్, చరిత్‌లు ప్రకటించారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని సోమశిలకు చెందిన నరశింహులు సీనియర్ జర్నలిస్ట్‌గా ఓ చానల్‌లో పనిచేస్తున్నారు. ఆయన నియోజకవర్గ జాప్ అధ్యక్షుడుగా నియమితులుకావడం పట్ల పలువురు ఆత్మకూరు ప్రాంత ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. తనవంతుగా జర్నలిస్టుల సంక్షేమానికి, సమస్యల పసరిష్కారానికి కృషిచేస్తానని నరశింహులు పేర్కొన్నారు. తనపట్ల నమ్మకంతో అధ్యక్షుడుగా నియమించిన జాప్ రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీ ఉపాధ్యాయుడికి ఘనసన్మానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నారంపేట పాఠశాలలో గత 8సంవత్సరాలుగా పనిచేసి ఇటీవల చెర్లోయడవల్లి పాఠశాలకు బదిలీ అయిన సి.హెచ్.నరేంద్రరెడ్డిని సోమవారం ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. నరేంద్రరెడ్డిని శాలువాలు, పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మాజీ శాసనసభ్యులు కంచర్ల శ్రీహరి నాయుడు ఈసందర్భంగా మాట్లాడుతూ.. నరేంద్రరెడ్డి గత ఎనిమిదేళ్ళుగా క్రమశిక్షణ, చిత్తశుద్ధి, అంకితభావంతో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించారన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులతోపాటు నైతిక విలువలను పెంపొందించారని కొనియాడారు. నాడునేడు ద్వారా పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు ఏ.వెంకటేశ్వర్లురెడ్డి, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వర్లురెడ్డి, ఎస్.శివరామిరెడ్డి, విద్యాకమిటీ చైర్మెన్ శ్రీనివాసులు, అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి ప్రసన్న, గ్రామస్థులు పెంచలయ్య, సుధీర్, రామయ్యలు పాల్గొన్నారు.

## బట్టేపాడులో పర్యటించిన ఎంపిడివో రఫీఖాన్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని బట్టేపాడులో సోమవారం ఎంపిడివో పి.రఫీఖాన్ పర్యటించారు. ఇంటింటా చెత్తసేకరణ, ఐవిఆర్ఎస్ కాల్స్ గురించి ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి, బట్టేపాడు ఎంపిటిసి మెంబర్ డాక్టర్ తూమాటి శశిధర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. వారు గ్రామంలో చెత్తసేకరణను పరిశీలించారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయరాదని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్య, పంచాయతీ కార్యదర్శి పోతల శ్రీనివాసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగం



- అందరిమదిలో చిరస్మరణీయుడు
- పేదలపాలిట పెన్నిధి వైఎస్ఆర్
- జయంతివేడుకల్లో వైసిపి నేతలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పాలన స్వర్ణయుగమని, ఆయన పేదలపాలిట పెన్నిధి అని, అందరిమదిలో చిరస్మరణీయుడని ఆత్మకూరుకు చెందిన వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు వద్ద వైఎస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్‌కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు, మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో ఈకార్యక్రమం నిర్వహించామని వైసిపి నాయకులు పేర్కొన్నారు. వైఎస్ఆర్ అమర్‌రహే, జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, మేకపాటి విక్రమ్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటిసి మెంబర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ప్రసంగిస్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించాక రైతులకు ఉచిత విద్యుత్ అందించారని, 75రూపాయల పెన్షన్‌ను 200రూపాయలకు అప్పట్లోనే పెంచారని, మహిళలకు పావలావడ్డీ, సున్నావడ్డీ రుణాలిచ్చారని పేర్కొన్నారు. పేదలు హాస్పిటల్‌కు వెళ్ళేందుకు ఇబ్బందిపడుతుండడాన్ని గమనించిన రాజశేఖర్‌రెడ్డి 108, 104 అంబులెన్స్ వాహనాలను ప్రవేశపెట్టారన్నారు. పేదలు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టారని, పేద విద్యార్థులు కార్పోరేట్ కాలేజీల్లో చదువుకునేలా ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టారన్నారు. రైతులప్రయోజనం కోసం జలయజ్ఞం అమలుచేశారన్నారు. ఆయన చేసిన మేలు ప్రజలు మరువలేరని, ఆయన అందరిమదిలో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు.

### సంక్షేమ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ : ఆనంద్‌రెడ్డి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమాల ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అని వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన నాడు ప్రవేశపెట్టిన 108,104అంబులెన్స్‌లు, ఆరోగ్యశ్రీ, ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ నాటినుండి నేటివరకు ప్రజలు ఎంతగానో ప్రయోజనం పొందుతున్నారన్నారు. అన్నివర్గాల కోసం రాజశేఖర్‌రెడ్డి సంక్షేమపథకాలు రూపొందించి అమలుచేసి అత్యంత ప్రయోజనం కల్పించారన్నారు. ఆయన ఆశయసాధనలో ముఖ్యమంత్రిగా ఐదేళ్ళు వ్యవహరించిన జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాల్లో ఆనందం చూడాలన్న లక్ష్యంగా అనేక సంక్షేమపథకాలు అమలుచేశారన్నారు. నేటి కూటమి ప్రభుత్వం హామీలు అమలుచేయకపోగా అక్రమకేసులు, అక్రమ అరెస్ట్‌లతో హడలెత్తిస్తున్నారన్నారు. నెల్లూరులో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిఇంటిపై రౌడీమూకల దాడి అమానుషమని, ఇలాంటి సంఘటన ఎన్నడూ జరగలేదని, ఏదేని విమర్శలు చేస్తే ప్రతి విమర్శలు చేయాలి లేదా న్యాయపరంగా సాగాలని, దొమ్మీలు అత్యంత దుర్మార్గమని ఆనంద్‌రెడ్డి పేర్కొంటూ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు.





### వైఎస్ఆర్ సంక్షేమపాలన మరువలేనిది : నాగులపాటి

రాష్ట్రంలో దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పాలన , ఆయన అమలుచేసిన సంక్షేమపథకాలను ప్రజలు మరువజాలరని, అందరిగుండెల్లో ఆయన నిలిచిపోయారని ఆత్మకూరు పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయనచేసిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమపథకాలు పేదవర్గాలకు, మధ్యతరగతి వర్గాలకు ఎంతెంతో ప్రయోనం కల్పించాయని, పేదలు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యసేవలు పొందడం, కార్పోరేట్ కాలేజీల్లో ఉన్నత విద్య పొందడాన్ని ప్రజలు మరువజాలరని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆశయం మేరకు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్నివర్గాలకు ప్రయోజనం కల్గించేలా, అందరిలో సంతోషం చూసేలా పథకాలు అమలు చేశారని ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండల జెడ్పీటిసి సభ్యురాలు, వైసిపి మహిళావిభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి ప్రసంగించారు. వైసిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, వైసిపి పంచాయతీరాజ్‌విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, ఆరవేడు, పమిడిపాడు సర్పంచ్‌లు సూరం ప్రసాద్‌రెడ్డి, మాలెపాటి సతీష్‌నాయుడు, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్‌బాషా, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కలామ్, కల్పనారెడ్డి, హేమలత, నందవరం ప్రతాప్, నందవరం ప్రసాద్, ముజీబుల్లా, పర్విన్, రమీమ్, జమ్ము, గడ్డం శ్రీనివాసులురెడ్డి, మీరామొహిద్దీన్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సర్పంచ్ రేసులో పోలుబోయిన..



- పార్టీ అధిష్టానం దృష్టిలో గుర్తింపు పొందిన నేత
- మాజీ ఎంపిపీ తనయుడిగా గుర్తింపు పొందిన శ్రీకాంత్ యాదవ్
- బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా పేరు..

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** రానున్నటువంటి పంచాయితీ ఎన్నికల్లో పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ పోటీ చేసేందుకు ఇప్పటికే సన్నాహాలు సిద్ధం చేసుకుంటున్నారు. వరికుంటపాడు మండలంలో 24 పంచాయతీలు ఉంటే అందులో బలమైన మేజర్ పంచాయతీ వరికుంటపాడు. పంచాయతీ ఆ పంచాయతీలో అనాదిగా రాజకీయ కుటుంబంగా పేరు పొందిన నాయకునిగా పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్ ఉన్నారు. పంచాయతీలోని ప్రజలకు ఏ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరిస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారు. 1983లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన ప్పటి నుంచి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్ తండ్రి అయిన పోలుబోయిన మాలకొండయ్య (వాజ్ పాయ్) పార్టీకి వీర విధేయులుగా ఉంటూ స్వర్గీయ మాజీ మంత్రి మాదాల జానకిరాములుకి ప్రియ శిష్యునిగా పేరు తెచ్చుకున్నారు. అంతేకాకుండా ఆయన తల్లి పోలుబోయిన వెంగమ్మ వరికుంటపాడు మండలం ఎంపిపీగా కూడా పనిచేసే మండలంలో ఎంతోమందికి జీవం ఉపాధి కల్పించింది. అంతేకాకుండా వాజ్పాయ్ వరికుంటపాడు పంచాయతీ ఉప సర్పంచ్గా, ఏఎంసి డైరెక్టర్గా, చెరువు ప్రెసిడెంట్గా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా, బీసీ సెల్ మండల అధ్యక్షునిగా ఎన్నో పదవులు చేసి మండలంలోని గుర్తింపు తెచ్చుకున్న నేతగా ఎదిగారు. ఆయన స్థానంలో ఆయన తనయుడు శ్రీకాంత్ యాదవ్ ఆయన ఆశయాలను పునికి పుచ్చుకొని తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షునిగా, మండల ప్రధాన కార్యదర్శిగా యూనిట్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఆయన శక్తివంచన లేకుండా పార్టీ కోసం కష్టపడి పనిచేశాడు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైసిపి చేస్తున్నటువంటి ఆగడాలను అడ్డుకొని ఎన్నో కేసులను సైతం ఎదురొడ్డి నిలబడి పోరాడిన నాయకుడు శ్రీకాంత్ యాదవ్. మొన్న జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వరికుంటపాడు పంచాయతీలో పార్టీకి మంచి మెజార్టీ తీసుకొచ్చేందుకు కృషి చేశారు. ఆయన ఎన్నో కష్టాలలో ఉన్నను పార్టీ కోసం లక్ష రూపాయలు అప్పు చేసి,శాశ్వత సభ్యత్వం తీసుకొని ఎంతోమంది కోటీశ్వరులకు ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా మండలంలో గుర్తింపు ఉన్న నాయకుడు శ్రీకాంత్ యాదవ్ ఆయన కానీ పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేస్తే ఏకగ్రీవం అయ్యేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని పోటీ వచ్చినా కూడా ఎవరు ఆయన తాటికే తట్టుకునే పరిస్థితి లేదని పలువురు రాజకీయ నాయకులు చర్చించుకోవడం విశేషం. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ పెద్దల ఆశీస్సులు కూడా ఆయనకు మెండుగా ఉన్నాయి.

### ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ దినోత్సవం

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలో పలు గ్రామాలలో ఎంఈఎఫ్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గతంలో కులంపేరు చెప్పుకునేందుకే సిగ్గుపడే మా మాదిగజాతి నేడు పేరు పక్కన కులంపేరు పెట్టుకునేస్థాయికి సగర్వంగా ఎదిగిందని ఎమ్మార్పీఎస్ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఇన్చార్జ్ ఆత్మకూరు డాక్టర్ ఆదిశేషు, సైదాపురం మండల ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులు మంగళపూరి చిరంజీవి తెలిపారు. ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సైదాపూరం మండలంలోని పలు గ్రామాలలో ముందు తమ కమిటీ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. మాదిగల హక్కుల సాధనకోసం ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ 26 ఏళ్ళు పూర్తిచేసుకుందని మాదిగలను ఏకతాటిపై నడిపిన తమ నేత మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

### హామీలు అమలుచేస్తున్న ప్రభుత్వం : రాష్ట్ర నాయకుడు దావా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నది తమ కూటమిప్రభుత్వమని, ఆత్మకూరును అభివృద్ధిపథంలో నిలుపుతున్నది నేత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనిరాష్ట్ర తెలుగుదేశం నాయకుడు దావా పెంచలరావు పేర్కొన్నారు. ఆయన సోమవారం సుపరిపాలనలోతొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆనం ఆదేశాలమేరకు మండలంలోని కరటంపాడు మజరా సాతానుపల్లిలో ఇంటింటా పర్యటించారు. అందరికీ ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, సాధించిన అభివృద్ధి గురించి తెలిపే కరపత్రాలను అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్‌పెంపు, మెగా డిఎస్‌సి, తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లపంపిణీ తదితర పథకాలను తమ ప్రభుత్వం అమలుచేసిందని, ఈనెలలో రైతులకు అన్నదాతసుఖీభవ పథకం అమలుకానుందని, ఆగస్టు15నుండి మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం లభించనుందని, అనంతరం ఆడబిడ్డనిధి పథకం అమలుకానుందని, అభివృద్ధిపరంగా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, రోడ్ల నిర్మాణాలు, మరమ్మత్తులు జరిగాయని, ఇంకా జరుగనున్నాయని ఆయన వివరించారు. ఒక్క ఏడాదిలోనే ఈకార్యక్రమాలు నిర్వహించి తొలిఅడుగు వేశామని, రానున్న నాలుగుసంవత్సరాల్లో అన్ని సంక్షేమఫలాలను అందిస్తామని, అన్నిప్రాంతాల అభివృద్ధి సాధిస్తామని పెంచలరావు పేర్కొన్నారు. నియోజకవర్గంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గతంలో వేలాదికోట్ల రూపాయలతో అభివృద్ధిని పరుగులు తీయించారని, మళ్ళీ ఈ ఏడాదిలో వందలాదికోట్లు నిధులు సాధించి ప్రగతిని పట్టా లెక్కించారని దావా పేర్కొన్నారు. కార్యక్రమంలో సోమశిల ఉత్తర కాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, సర్పంచ్ పూను గుంట రేవతి, తెలుగుదేశం నాయకుడు పూనుగుంట శ్రీరాములు, గట్టుపల్లి పెంచలరావు, దివానపు పురంధర్, శ్రీహరి, ప్రవీణ్, పలువురు కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను వింజమూరులో మంగళవారం మండల వైసిపి కన్వీనర్ రేవు నూరి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేకులు కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి మరణం లేని మహానేత అని నేటికీ ప్రజల గుండెల్లో సజీవంగా నిలిచే ఉన్నారన్నారు పేద బడుగు బలహీన వర్గాల కోసం వైయస్సార్ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి పేదవాడు గుర్తించుకున్నారన్నారు. ప్రతి పేదవాడు మెరుగైన ఆరోగ్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి కొన్ని లక్షల ఆపరేషన్లు కార్పొరేట్ వైద్యశాలలో చేయించి వారికి నూతన జీవితాన్ని ప్రసాదించారన్నారు. అదేవిధంగా గ్రామీణ పేద ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయుడుకి వైయస్సార్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్తును అందించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు నేటికీ పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా వైయస్సార్ తెచ్చిన సంక్షేమం తొలగించే ధైర్యం ఎవరూ చేయలేరన్నారు వైయస్సార్ ఆశయాలు కొనసాగించేలా మరలా 2029లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అఖండ



మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని మళ్లీ వైయస్సార్ పాలన కావాలంటే జగనన్న సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి వైసిపి జిల్లా జాయింట్ సెక్రెటరీ గణపం రమేష్ రెడ్డి బయ్యపురెడ్డి విజయ్ కృష్ణారెడ్డి మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మద్దిరెడ్డి వీరారెడ్డి కర్నాటి రామిరెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఆనంగి రాజేష్ దాదిబత్తిన రమణారెడ్డి రోడ్డ కొండయ్య సాంబయ్య అనిమిరెడ్డి గూడ రమణారెడ్డి వంగాల శ్రీనివాసరెడ్డి షేక్ నజీర్ ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు.

# దివంగతనేత వైయస్ రాజశేఖర్ 76 జయంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** దివంగత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ట్రంకు రోడ్లో తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ.. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి ఎంతో ఘనంగా జరిగిందని, ఆయన పాలన ఒక చరిత్రని ఆయన తెలిపారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత మహా నేత వైయస్సార్ అని తెలిపారు. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం నిత్యము తపించే వారిని వారు తెలిపారు. చనిపోయినా కానీ ఈరోజు వరకు ఆయన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. అందుకే రాష్ట్ర మొత్తం ఈరోజు వైయస్సార్ జయంతి వేడుకలను ఒక పండుగ వాతావరణం లాగా నిర్వహించారని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పేదవారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్లో పెయింటింగ్ కాంపిటేషన్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రశాంతి నగర్ నందు గల నారాయణ సీబీఎస్ఈ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం పెయింటింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల పెయింటింగ్ లతో అబ్బురపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్యలు హాజరై విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ ను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామన్నారు. పెయింటింగ్ కాంపిటీషన్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు అన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు అనంతరం




పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పై కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని, మరొక్కసారి ఇలాంటి పరిస్థితి వస్తే చూస్తూ ఊరుకోమని జలదంకి మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి హెచ్చరించారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిలు అందరికీ ఆదర్శంగా ఉంటూ, తమ సొంత నిధులను వెచ్చించి రాజకీయాలు చేస్తుంటే చూసి ఓర్వలేక తమ ఉనికి కోసం వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సభ్య సమాజం తలదించుకునే విధంగా వేమిరెడ్డి దంపతులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. జిల్లాలో ఉన్న ఒకే ఒక మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అని, ఆమె కూడా ప్రజాసేవకే తమ జీవితం అన్న విధంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి అండగా నిలిచి ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. వేమి రెడ్డి దంపతులపై ప్రసన్న చేసిన వ్యాఖ్యలు ప్రతి ఒక్కరి మనసులను కలచివేశాయన్నారు. వైసీపీ నాయకులకు మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ మాట్లాడడం అలవాటుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## భక్తుల దాహార్తి తీరుస్తున్న కార్పొరేషన్ సిబ్బంది



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మతసామరస్యానికి ప్రతికైనా బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం నెల్లూరు కార్పొరేషన్ అధికారులు స్వచ్ఛ మైన తాగునీటిని అందిస్తూ వారి దాహార్తి తీరుస్తున్నారు. గతంలో దర్గా ప్రాంగణంలో డ్రమ్ముల్లో తాగునీరు ఏర్పాటు చేసేవారు. అయితే ప్రస్తుతం దర్గాకు వస్తున్న భక్తులకు స్వచ్ఛమైన తాగునీరును ఇస్తున్నారు. ఎండ వేడితో క్యూ లైన్ లో భక్తులు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు కార్పొరేషన్ సిబ్బంది వారికి తాగునీరు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు రూపాయలకే 20 లీటర్ల ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీరు అందిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా బారా షహీద్ దర్గా ప్రాంగణంలో భక్తులకు అవసరమైన స్వచ్ఛమైన తాగునీటి ఏర్పాట్లు చేశారు. నగర పాలక సంస్థ అధికారులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సౌకర్యానికి పలువురు అభినందనలు తెలుపుతున్నారు. దర్గా ప్రాంగణం, క్యూలైన్‌లో ప్రత్యేకంగా తాగునీటి సదుపాయాలు కల్పించి నిరంతరం భక్తుల దాహార్తి తీరుస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా అధికారులు ఈ ఏర్పాట్లు చేయడం జరిగింది. రొట్టెల పండుగ సందర్భంగా మంగళవారం పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తుల దాహార్తి తీర్చి వారి ప్రశంసలు నగరపాలక సంస్థ అధికారులు అందుకుంటున్నారు.

## బీఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు(115) ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్ పేట మండలంలోని బిఎల్ఓ లకు మొదట శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన ఏఎస్పేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క బిఎల్ఓ శిక్షణ పొంది ఉండాలని తెలిపారు. కొత్త ఓటర్ల చేరిక, మరణించిన ఓటర్ల తొలగింపు, ఓటర్ల యొక్క సవరణలు ఉంటే బాగా చేయాలని తెలిపారు అలాగే ఓటర్ల లిస్టును ఎప్పటికప్పుడు ప్యూరిఫికేషన్ చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బిఎల్‌వోలకు ఏఎల్ఎంటిగా ఏఎస్ఓకే రాజేంద్ర శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఎల్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవాల్లో భాగంగా కీచకవధ



**నెల్లూరు కల్చరల్, మేజర్ న్యూస్ :** నెల్లూరు మూలాపేట లోని శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం చప్పర ఉత్సవం ఘనంగా నిర్వించారు. రాత్రి కీచకవధ కార్యక్రమం నిర్వహించారు. పాండవులు అజ్ఞాతవాసంలో ఉన్నప్పుడు, విరాటరాజు కొలువులో ద్రౌపది (మాలిని వేషంలో) పనిచేస్తుంటుంది. కీచకుడు ద్రౌపదిని చూసి మోహించి, ఆమెను తన భార్యగా చేసుకోవాలని అనుకుంటాడు. అతను ఆమెను వేధిస్తుంటే, ద్రౌపది భీముడి సహాయం కోరుతుంది. భీముడు కీచకుడిని చంపడానికి పథకం వేస్తాడు. కీచకుడు రాత్రి నర్తనశాలకు రమ్మని మాలిని (ద్రౌపది) పిలిచినప్పుడు, భీముడు అక్కడే పొంచి ఉంటాడు. చీకట్లో మాలిని అనుకుని కీచకుడు భీముడిపై దాడి చేయడానికి వస్తాడు. భీముడు కీచకుడిని ఎదుర్కొని, అతనిని చంపుతాడు. ఈ సంఘటన కీచక వధగా ప్రసిద్ధి చెందింది. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి జానకమ్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు వారి ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషముగా తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించినారు.

# ఆత్మకూరులోని 18వవార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 18వవార్డులోసోమవారం మున్సిపల్ కౌన్సిలర్ గంధళ్ళ వేణు, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ పి.సాగర్‌ల ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు నిర్వహించిన ఈకార్యక్రమంలో వారు ప్రతి ఇంటికెళ్ళి తెలుగుదేశం,జనసేన,బిజెపిల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈఏడాదిపాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి, ప్రజలకందిస్తున్న సంక్షేమఫలాలు, పరిష్కరిస్తున్న సమస్యలు గురించి ప్రజలకు వివరించడంతోపాటు ఆ వివరాలతో కూడిన కరపత్రాలను అందరికీ అందజేశారు. ఇప్పటికే ఈఏడాదిలో అమలుచేసిన ఎన్నికలనాటి హామీలైన పెన్షన్‌పెంపు, మెగా డిఎస్‌సి,ఉచితంగా గ్యాస్‌సిలిండర్లు, విద్యార్థులకు తల్లికివందనం నగదు జమ తదితరాలను వివరించారు. ఈనెలలో అన్నదాతసుఖీభవ, వచ్చేనెల15నుండి మహిళలకు ఉచితబస్‌సౌకర్యం, అనంతరం ఆడబిడ్డనిధి అమలు చేయనున్నామని వేణు,సాగర్‌లు ప్రజలకు వివరించారు. ఇంటింటా ఏదేని సమస్యలున్నాయని అని అడిగి తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డులో రోడ్డు, డ్రైన్ సమస్యలను మంత్రి రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. గడపగడపకు వెళ్ళి కరపత్రాలందజేసి ప్రభుత్వ పధకాలు పొందుతున్నారాలేదా అని అడిగి తెలుసుకోవడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు అయిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు అస్లామ్,పలువురు టిడిపి కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో ప్రజారంజకపాలన అందించిన ప్రభుత్వం : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం ప్రజారంజకపాలన అందించిందని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నిర్ణయం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు పట్టణంలోని 9,15వార్డుల్లో సుపరిపాలనలోతొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇంటింటా పర్యటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుదేశం నాయకులతో కలిసి చంద్రారెడ్డి ఈరెండు వార్డుల్లో ఇంటింటికెళ్ళి కూటమి ప్రభుత్వం అందించిన, అమలుచేసిన సంక్షేమకార్యక్రమాలు, సాధించిన అభివృద్ధిని వివరించే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. వారికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరించారు. ఈసందర్భంగా చంద్రారెడ్డి ప్రసంగిస్తూ గత సంక్షోభపాలననుండి ఏడాదిక్రితం సంక్షేమపాలనకు ప్రజలు అవకాశం కల్పించారన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళాతీయించిన పరిస్థితినుండి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గట్టెక్కిస్తూ అభివృద్ధి సాధిస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన పథకాలను అమలులోకి తెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలికవ్యాధిగ్రస్థులు తదితరులకు పెన్షన్‌లను గణనీయంగా పెంచి ప్రతినెలా 1వతేదీనాడే ఠంఛనుగా ఇంటింటికి సిబ్బంది వెళ్ళి పంపిణీచేసేలా అమలుచేస్తున్నారని, మహిళలకు గ్యాస్‌సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నారని, బడుల్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాల్లో తల్లికివందనం నగదు జమచేశారని, ఈనెలలో రైతులకు అన్నదాతసుఖీభవ పథకంద్వారా నిధులు జమచేయనున్నారని, ఆగస్టు15నుండి మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం కల్పించనున్నారని, ఆడబిడ్డనిధి తదితర పథకాలను కూడా త్వరలో అమలుచేయనున్నామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఘోరంగా దెబ్బతిన్నరోడ్లకు మరమ్మత్తులు చేయించామని, సిసిరోడ్లు నిర్మించామని, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాలు ప్రారంభించి శరవేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొంటూ అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగేలా అనుభవజ్ఞుడు, పాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు చేస్తున్నారని, ఈ ఏడాదిలోనే ప్రజలకు సుపరిపాలన అందించారని, మిగతా నాలుగేళ్ళలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకోనున్నారని, ఆత్మకూరు నియోజక వర్గంలో అనూహ్యంగా నిధులు సాధిస్తున్న సీనియర్ నేత, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రగతిని పట్టాలెక్కించి పరుగులు తీయి స్తున్నారని చంద్రారెడ్డి పేర్కొంటూ ప్రజలు నిత్యం ఆశీస్సులంద జేస్తుండాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, పి.సాగర్, తోట సందీప్, వెళ్ళ సుమతి, పి.సామ్రాజ్యం, తోట అనిల్‌కుమార్, హరి, మోజెష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డిపై కేసు నమోదు చేయాలి

## కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి డిమాండ్



**కావలి, మేజర్‌న్యూస్ :** కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వేమిరెడ్డి దంపతులపై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను ఖండించాలని అలాగే మహిళలపై ప్రసన్న కుమార్‌రెడ్డి అభ్యంతర వ్యాఖ్యలను పోలీసులు సుమోటగా తీసుకొని కేసు నమోదు చేయాలని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఒక మహిళ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేయడం కించపరిచే మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అని వారు తెలిపారు. ఆడవాళ్ళపై ఇటువంటి ఇలాంటి భాష మాట్లాడితే మీరు సహిస్తారని వారిని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో ఘోరం ఘోరంగా ఓడించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసన్న కుమార్ రెడ్డిని కోవూరు ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా సిగ్గు రాలేదని మహిళలపై దిగజారిన మాటలు విన్న ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి ఉందని ప్రసన్నకుమార్ రెడ్డి లాంటి నేతలను రాజకీయాలనుండి శాశ్వతంగా బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాలో విపిఆర్ ట్రస్ట్ స్థాపించి విద్య, మినరల్ వాటర్ ప్లాంట్ లో జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూ.. వారి దంపతులపై ప్రసన్న చేసిన వాక్యాలు దురదృష్టకరమని తెలిపారు. అలాగే రాష్ట్రంలో నల్లపురెడ్డిలో కుటుంబానికి ఒక విలువ ఉందని ఆ విలువను ప్రసన్నకుమార్ రెడ్డి మంట కలిపారని ఎద్దేవ చేశారు. ప్రెస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడిన భాషలో అభ్యంతరాలు ఏమన్నా ఉన్నాయో.. చెప్పాలని ప్రశ్నించారు. ప్యాకేజీ ప్రసన్న అనడం తప్పని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని ప్యాకేజీ స్టార్ట్ అనడం అది తప్పుగా అనిపించలేదా.. అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు బుద్ధి చెప్పిన ఏమి చేయలేక మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వ్యక్తిగత హననం చేయడం పరిపాటి అయిందని అలాగే గతంలో నారా భువనేశ్వరి పైన, జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లి షర్మిల పైన, కూడా నోరు పారేసుకోవడం సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టించడం నీచ రాజకీయాలకు ఓడి కడుతున్నారని ఇటువంటి నేతలపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రేపు గురుపౌర్ణమి వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలో వెలసి ఉన్న శ్రీగణేష దత్తసాయి మం దిరంలో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులచే కాగడ, సంధ్యా హారతి, పం చామృతాభిషేకం, నిత్య పూజలు, పల్లకిసేవ, ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు చేపట్టడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ, పలు సాంస్కృతిక కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

# దాసరపల్లి లో తాగునీటికి కష్టాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దాసరిపల్లి గ్రామం లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో నెల రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని మంగళవారం గ్రామస్తులు వాపోయారు. గ్రామానికి తాగునీరు సరఫరా చేసే మూడు మోటార్లు ట్రాన్స్ఫార్మర్ కింద ఉన్నాయన్నారు. నెల రోజుల క్రితం ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో తాగునీటి కష్టాలు తప్పడంలేదన్నారు. ట్రాన్స్ఫార్మర్ను మార్చాలని సంబంధిత అధికారులకు సూచించినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ట్రాన్స్ఫార్మర్ మరొకటి ఏర్పాటు చేయాలని, విద్యుత్ సమస్యలను ఏమైన చెప్పినా లైన్మెన్ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్కు మరమ్మత్తులు చేపట్టి తాగునీటి కష్టాలు తీర్చాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

# నల్లపరెడ్డిని పరామర్శించిన ఆనం దంపతులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ వై. ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి మాజీ మంత్రి కోవూరు నియోజకవర్గ సమన్వయకర్త నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని సుజాతమ్మ కాలనీ లో వారి నివాసం నందు కలవడం జరిగింది. అనంతరం నిన్న జరిగిన ఘటనపై ప్రసన్నకుమార్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగతంగా, వైసీపీ పార్టీ తరపున మీకు అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ : ఎమ్మెల్యే కావ్య



**బోగోలు, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలో ఇటీవల అనారోగ్యపాలైన బోగోలు మండలంలోని జక్కేపల్లి గూడూరు గ్రామానికి చెందిన దావులూరి ఉమాదేవికి లక్ష రూపాయలు, దగదర్తి మండలంలోని తడకలూరు గ్రామానికి చెందిన శ్రీ పేట శివరామయ్యకి 3 లక్షల 50వేల రూపాయలు మరియు కావలి పట్టణానికి చెందిన శ్రీమతి తాడిపత్రి రాధికకి 2 లక్షల 50 వేల రూపాయలు ఎల్‌వోసిలను ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మంజూరు చేయించడం జరిగింది. వీరు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాబట్టి అంత మొత్తం చెల్లించి వైద్యం చేయించుకునే స్తోమత వీరికి లేక స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ని ఆశ్రయించడంతో ఎమ్మెల్యే త్వరితగతిన స్పందించి సీఎం సహాయ నిధికి అప్లై చేయించి ఎమ్మెల్యే చొరవతో వెను వెంటనే ఎ 7 లక్షల రూపాయలను మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో ముగ్గురికి అందించడం జరిగింది. అంతేకాకుండా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యొక్క యోగక్షేమాలను తెలుసుకొని, వైద్యులతో ఆపరేషన్ విజయవంతం చేయాలని వైద్యులను కోరడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, కావలి శాసనసభ్యులు, దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారికి అభినందనలు తెలిపిన లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ నాయకుడు ఎర్రం వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.